# దేవుడి దండం

**-రావి-ఎన్-అవధాని**

"ఏమిటండీ మీ బావగారి చాదస్తం. అన్ని సౌకర్యాలూ సమకూరుతాయని మారుమూల గ్రామల్లో వున్నవారంతా పట్నం వచ్చి పెళ్లిళ్లు జరిపించుకుంటున్నారు. మరి ఈయనగారు కూతురు వెళ్లి ఆ పల్లెటూరిలోనే చేస్తానని భీష్మించుకోవడం ఏమిటి? అయినా ఏముందా పల్లెల్లో? ఏ చిన్న వస్తువు కావాల్సినా పట్నం పోవాల్సిందేకదా? ఇకపోతే పెళ్లికొడుకు బంధువులంతా పెద్ద ఉద్యోగస్తులు, పట్నవాసులు. వాళ్లకి కనీస సదుపాయాలు సమకూర్చడం ఈయనకు ఆ గ్రామంలో వీలవుతుందా? కొడుకులిద్దరూ ఆస్తి పంపకం చేసుకుని వెళ్లిపోయారు. ఈనాటివరకూ తిరిగి చూడలేదు. వీరి యోగ క్షేమాలు కూడా అడగలేదు. ఒంటరివారు, పెద్దవయస్సు. ఈయనవల్ల ఏ పని జరుగుతుంది? పోనీ డబ్బు దండీగా ఉందా అంటే అదీలేదు. కొడుకుల చదువులకు లక్షలు ఖర్చు చేసారు. మిగిలిన భూములు వాటాలు వేయించి కొడుకులు తమవంతు అమ్ముకుపోయారు. వీరికి మిగిలింది ఐదు ఎకరాల పొలం, తాతల కాలం నాటి మండువా ఇల్లు. పొలం మీద రాబడి వారి తిండికే సరిపోతుంది. అటు మీ అక్కగారు, ఇటు మీ బావగారు దానధర్మాలు చేయడంలో పోటీ పడతారు. మరి ఈ పెళ్లి ఎలా చేయగలరో అగమ్యగోచరంలా ఉంది" అంది విశాల.

"నువ్వు చెప్పినవన్నీ అక్షర సత్యాలే. కాదనలేను. నా చిన్నతనంలో మా నాన్నగారు పోతే నన్ను చేరదీసి చదువు చెప్పించి ప్రయోజకుడ్ని చేసి మా కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకున్నారు. నాకు ఆయనమీద గౌరవం, విశ్వాసం ఉన్నాయి. ఏ విషయమైనా ఆయనను ఎదిరించి మాట్లాడలేను. ఆయన ఏ పని చేసినా అందులో ఏదో అర్థం, పరమార్థం ఉంటుందనే నా నమ్మకం" అన్నాడు శివరాం.

"అదికాదండీ. నేను అనేదేమిటంటే ఈ శుభకార్యం మీ చేతులమీద జరిపించమని ఆ బాధ్యత మనకి అప్పగిస్తే మనం ఇక్కడ చక్కటి కళ్యాణ మండపం బుక్ చేసి పెళ్లికి ఏర్పాట్లన్నీ ఘనంగా జరిపించేవాళ్లం కదండీ. ఆయన కాలు కదపనవసరం లేకుండా దగ్గరుండి అన్న మనమే చూసుకునేవాళ్లం. డబ్బు విషయం ఏమైనా చెప్పారా?"

"ఏమీ చెప్పలేదు. అయినా నేను అడిగాను. పెళ్లికి కావాల్సిన వస్తువులు ఏవైనా ఇక్కడ కొని తేవాలా అని? ఏమీ వద్దు... అమ్మాయిని, పిల్లల్ని తీసుకుని మూడురోజులు ముందురా అన్నారు."

"పోనీ మీ అక్కగారిని అడగలేకపోయారా?"

"అడిగాను. ఆ విషయాలు తనకు తెలియవంది."

"ఎందుకైనా మంచిది. చేతికాపుకోసం ఓ పాతికవేలు బ్యాంకులో డ్రా చేసి తీసుకురండి. కార్లో ఫుల్‌గా పెట్రోలు పోయించుకుని రండి" అంది.

రామచంద్రయ్యగారు ఎంఎ పాసై తన స్వగ్రామం రాంవరం అగ్రహారంలో స్థిరపడ్డారు. వారిది జమిందారీ వంశం. వీరి హయాంలో పిత్రార్జితం, స్థిర చరాస్తులు చాలావరకూ హరించుకుని పోయాయి పిల్లల చదువులకు, దానధర్మాలకు. ఆయన కొడుకులిద్దరిలో పెద్దవాడు శశిధర్. ఎమ్ఎస్ చేసి హైదరాబాద్‌లో నర్సింగ్‌హోం పెట్టాడు. రెండోవాడు కమలాకర్. కంప్యూటర్ ఇంజనీర్, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. వారిద్దరూ తమకు నచ్చిన అమ్మాయిలను తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా పెళ్లి చేసుకుని హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. తల్లిదండ్రులతో పోట్లాడి ఆస్తి పంపకాలు చేయించి తమవంతు వాటా అమ్ముకుని వెళ్లిపోయారు.

రామచంద్రయ్య జానకమ్మలకు ఇద్దరు అబ్బాయిల తరువాత పది సంవత్సరాలకు రాధ జన్మించింది. రాధ బిఏ వరకు చదివింది. చుట్టుపక్కల పదిగ్రామాల్లో మంచి పలుకుబడి, గౌరవం ఉంది రామచంద్రయ్యకు. ఆయనను అందరూ దైవ సమానంగా చూస్తారు. ఎవరికి ఏ సహాయం కావాల్సి వచ్చినా ఆయన వారికది అందిస్తారు. పంచాయితీలో ఆయన తీర్పుకు అందరూ కట్టుబడి ఉంటారు. ఆయన మాట వారికి వేదవాక్కు.

రామచంద్రయ్యగారి ప్రాణ స్నేహితుడు హనుమంతయ్య. అంతేకాదు హనుమంతయ్య తాతముత్తాతలు వంశపారంపర్యంగా రామచంద్రయ్యగారి పొలాలు దున్ని సేద్యం చేస్తున్నారు. హనుమంతయ్యకు చదువు అబ్బలేదు. అతనికి భార్య గౌరమ్మ ద్వారా పెద్ద మొత్తంలో ఆస్తి కలసొచ్చింది. వారికి ముగ్గురు కొడుకులు. పెద్దవాడు జానకిరాం, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. రెండోవాడు జయరాం బ్యాంకు మేనేజర్. మూడువాడు అభిరాం అగ్రికల్చర్ బిఎస్‌సి పాసై వ్యవసాయం చేపట్టి తండ్రికి విశ్రాంతినిచ్చాడు. తోటి వ్యవసాయదారులకు అవసరమైన సలహాలను, సహకారం అందిస్తూ అందరి మన్ననలనూ పొందుతున్నాడు.

హనుమంతయ్య పెద్దకోడలు కమల, రెండో కోడలు నీరజ. ఇద్దరూ లెక్చరర్స్. మూడో కోడలు పద్మ భర్తకు, అత్తమామలకు సేవ చేయడంలో దిట్ట. కొడుకులు, కోడళ్లు హనుమంతయ్యను, అతని భార్యను ఎంతలా అభిమానించి గౌరవించి సేవ చేస్తున్నారో అంతకు రెండింతలు అధికంగా రామచంద్రయ్యగారిని జానకమ్మగారిని గౌరవిస్తున్నారు.

హనుమంతయ్య ముగ్గురు కొడుకులకూ అవసరమైన విద్యను అందించడమేగాక వారు జీవితంలో స్థిరపడడానికి ముఖ్యకారకులు రామచంద్రయ్యగారు. వారికి ఆయనమీద విశ్వాసము, గౌరవం, అభిమానం ఉన్నాయి.


అభిరాం కంటే రాధ ఆరేళ్లు చిన్న. ఆమెను చిన్నప్పుడు ఎత్తుకుని తిప్పేవాడు. రాధ వాడిని చిట్టన్నా అని, మిగిలిన ఇద్దర్నీ, పెద్దన్నా, చిన్నన్నా అని పిలుస్తుంది. హనుమంతయ్య కొడుకులిద్దరూ పట్నం నుండి ప్రతి ఆదివారం, సెలవు దినాల్లో వచ్చి తల్లిదండ్రుల యోగక్షేమాలు

చూస్తున్నారు. వచ్చినప్పుడల్లా రామచంద్రయ్యగా రింటికి పోయి వారి క్షేమ సమాచారాలు తెలుసు కుంటున్నారు.

"నా బిడ్డలు పనికి ఒల్లు దాసుకోరు. రైతుబి డ్డలు. టయాంల సిలకట్టు ఎగ్గట్టి పొరట్టుకుని పొలంల దిగతారు'' అంది గౌరమ్మ.

శివరాంకి తన పొరపాటు తెలిసింది. వెంటనే వారికి సారీ చెప్పి నొచ్చుకున్నాడు. "పర్లేదు తమ్ముడూ. అల్లూ నీ మేనల్లుల్లే'' అంది గౌరమ్మ.

రామచంద్రయ్యగారు వచ్చి బావమరిదిని, విశాలను, పిల్లల్ని పలకరించి కుశల ప్రశ్నలు వేసారు.



రామచంద్రయ్యగారు తన స్నేహితుడు హనుమంతయ్య వెంట లేనిదే గుమ్మం దిగరు.రాధమ్మకు పెళ్లి సంబంధం తీసుకువచ్చాడు జానకిరాం. అబ్బాయి అతనివద్దే జూనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. మంచివాడు, బుద్ధిమంతుడు. తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. రాధమ్మను చూసి నచ్చినట్లు చెప్పాడు. కట్నకానుకలు అవసరంలేదన్నాడు. తమ హోదాకు తగిన విధంగా పెళ్లి జరిపించమన్నారు. రామచంద్రయ్యగారు ఈ శుభవార్తను కొడుకులిద్దరికీ ఫోన్‌లో చెప్పారు.

"మీరు తొందరపడి వారికి మాట ఇవ్వకండి. కట్నకానుకలు వద్దంటే లాంఛనాల పేరుతో లక్షలు గుంజుతారు. అంత పెద్ద సంబంధానికి మీరు సరితూగలేరు. చిన్న సంబంధం ఏదైనా చూసి చేయండి. పెళ్లి ఖర్చులకు మా వంతు చెరో రెండువేలు పంపగలం'' అని చెప్పారు. కొడుకుల మాటలకు రామచంద్రయ్యగారు విచారించలేదు. వారిమీద ఆయన ఆశలు పెట్టుకోలేదు. పెళ్లిపనులు ప్రారంభించారు.

★★★

శివరాం భార్యాపిల్లలతో రాంవరం చేరుకునేసరికి ఉదయం ఎనిమిది గంటలయింది. రామచంద్రయ్యగారి ఇంటిముందు తాటి కమ్మలతో విశాలమైన పందిరి వేయబడింది. పనివాళ్లు తోరణాలు కడుతున్నారు.

తన కారువంక చూస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని పిలిచి సామాన్లు ఇంట్లోకి తీసుకుని రమ్మన్నాడు. వారు ఇంట్లోకి వెళ్లేసరికి వారికి రాధమ్మ ఎదురొచ్చి స్వాగతం చెప్పింది.

"అమ్మా! మామయ్య, అత్తయ్య వచ్చారు'' అని కేకేసింది. జానకమ్మగారు వచ్చి తమ్ముడిని, మరదలిని పిల్లల్ని పలకరించి కుశల ప్రశ్నలు వేసారు. ఇంతలో రాధమ్మ కెవ్వుమంది.

"ఏమిటిది పెద్దన్నా. మీరు సామాన్లు మోసుకొస్తున్నారేంటి? దింపండి'' అని వారి చేతిలో సామాన్లు దింపించి "ఏమిటి మామయ్యా నువ్వు మరీనూ. వీళ్లెవరనుకున్నావు?'' అంది.

శివరాం అవాక్కయ్యాడు.

"మీ అన్నలు అలసిపోరులేవమ్మా. చెల్లెలి పెళ్లికి ఆమాత్రం నడుం వంచనీ'' అంది కమలమ్మ నవ్వుతూ.



"నాను గురుతున్నానా?" అని హనుమంతయ్య పలకరించి తన భార్యను, కొడుకులను, కోడళ్లను పరిచయం చేసాడు.

నీరజ బక్కెట్‌తో నీళ్లు తెచ్చి మండువాలో తూమువద్ద పెట్టి "మీరు కాళ్లు చేతులు కడుక్కుంటే టిఫిన్ రెడీగా ఉంది" అంది.


వంటవాళ్లు అందరికీ టిఫిన్స్ సర్వ్ చేసారు. మండువాలో అందరూ వరుసగా కూర్చుని ఫలహారాలు చేస్తున్నారు. పద్మ పాలు, పెరుగు పనివాడి చేత పట్టించుకొచ్చింది.

"పెల్లోరింటి కలొచ్చేసినాదిప్పుడు" అంది నవ్వుతూ.

"ఏటి తల్లీ! ఇంతాలీసవైపోనాది? సిట్టిబాబేడి?" అంది గౌరమ్మ.


"పసరాల పని సేపించి నాను బయలెల్లబోతుంటే బీమన్నొచ్చి "సెల్లెమ్మా! ఆకలవుతుంది సల్టికూడుంటే ఎట్టు. రేతిరి కూడు దినలేదు" అన్నాడు.

"రెండు దినాలయి మనింటికాడ వంటనేదని సల్దికుండలు తొలిపేసినాను. ఆడికి కుసిత ఉప్మా సేసి పెడదావనుకున్నా"



## మేమే గ్రేట్...!

ఆడవాళ్ల కన్నా మగవాళ్లే గ్రేట్ అనుకుంటారు చాలామంది. కానీ మా ఆడవాళ్లే అన్ని విధాలా గ్రేట్ అంటుంది ప్రియాంకా చోప్రా. స్త్రీగా పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నాని చెప్పే ప్రియాంక ఇటీవల ఓ మెన్స్ షర్ట్స్ పబ్లిసిటీలో పాల్గొంది. 'మగవాళ్ల షర్టులకి నాలాంటి ఆడవాళ్లు ప్రచారం చేయడం ఏంటి అనుకుంటున్నారు కదా. కానీ మేం మగవాళ్లలా షర్టులూ, ట్రౌజర్లూ ధరించి తిరగ్గలం. కానీ మగవాళ్లు మాత్రం ఆడవాళ్లలా స్కర్టులు ధరించగలరా? ఆఫ్‌కోర్స్, ఒక్క స్కాట్‌లాండ్‌లో మినహా స్కర్టులు వేసుకునే మగాళ్లని చూపించండి' అంటూ ముసిముసి నవ్వులు నవ్వింది ప్రియాంక.




"ఆడికి పలారం కాయదు. బువ్వొండు మావు నలుగురం కుసింత తింతావని మీ అబ్బాయి సెప్పారు. ఆరికి బువ్వొండి పెరుగేసి పెట్నా. ఆరు బువ్వ దిని పనుందని ట్రాక్టరు యేసుకుపోయారు."

"బావుంది తల్లీ. ఆల్లకోసం బోజనం పలారాలు సేపించాము ఈడ. ఆల్లవొరసది. నువ్వొచ్చి కూకుని పలాం చెయ్యి" అంది.

అందరూ పలహారాలు చేసి కాఫీ త్రాగారు.

రామచంద్రయ్యగారు శివరాంని పిలిచి పెళ్లి పనులన్నీ ఓమారు పరిశీలించి ఇంకా ఏమైనా బాకీ ఉన్నాయేమో చూడమన్నారు. జానకిరాం డైరీ తీసి చేయాల్సిన పనులు ఇంతవరకూ పూర్తి చేసినవి శివరాం దంపతులకు వివరించాడు.

మీల్స్, కాఫీ, టిఫిన్స్, స్వీట్ పేకెట్స్, గ్రామ సంతర్పణ వగైరా పనులన్నీ కేటరింగ్ వారికిచ్చారు.

మీల్స్ టేబుల్స్, కుర్చీలు, సర్వింగ్, క్లీనింగ్ అంతా వారిదే. పెళ్లిమండపం డెకరేషన్, లైటింగ్ వగైరా కూడా కాంట్రాక్టుకిచ్చారు.

పెళ్లివారికి బంధువులకోసం కొన్న బట్టలు, పెళ్లి సామాన్లు కొన్నవన్నీ చూపించారు.

బట్టలన్నీ మంచి ఖరీదైనవి. డిజైన్స్ చాలా బాగున్నాయి. ఏ పనీ విడిచి పెట్టలేదు.

శివరాం దంపతులు అరేంజ్‌మెంట్స్ చూసి ఆశ్చర్యపోయారు.

పెళ్లివారి కోసం రెండు మారుతీ కార్లు, ఒక జీపు, ఒక బస్సు ఏర్పాటు చేసారు.

అభిరాం అతని స్నేహితుల్ని పదిమందిని, పనివాళ్లను పదిమందిని అన్ని పనులకూ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసాడు.

మగపెళ్లివారు మొత్తం 50 మంది వస్తామన్నారు. విడిదికి ఏర్పాటు చేసిన మండువా ఇంట్లో మొత్తం పది గదులున్నాయి.

ప్రతి గదిలో ఐదేసి మంచాలు పరుపులు వేయించారు. గదుల్లో సీలింగ్ ఫేన్లున్నాయి. శివరాం దంపతులు పెళ్లి పన్లు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు.

"మందీ మార్బలం పుష్కలంగా ఉంది కనుకనే ఏర్పాట్లన్నీ ఇంత పకడ్బందిగా చేయగలిగారు. పట్నంలో మనం ఎంత డబ్బు ఖర్చు చేసినా ఇంత చక్కటి ఏర్పాట్లు చేయలేము" అనుకున్నారు.

పెళ్లి ఖర్చులు అంచనా వేసారు. సుమారు నాలుగులక్షలకుపైనే తేలింది. ఆయన అంత సొమ్ము ఎలా సమకూర్చుకోగలిగారో ఎంత ఆలోచించినా శివరాం దంపతులకు అంతు చిక్కలేదు. చివరకు హనుమంతయ్యను ఏకాంతంగా కలిసి అడిగారు.

"ఆరికేటండీ కత్తూరి పోసిన సీసా. పెజలకి దేవుడండీ. ఆ బాబు ఈ కొడితే సాలు ఇట్టాటి పెల్లిల్లు ఎన్నేనా సేపించడానికి జనాలు కాసుకున్నారు. దేవుడి వొరాలు అందరికీ దక్కవండి. అదురుట్ట ఉండాల, పున్నెం సేసుకు పుట్టాల. మా ముగ్గురు బిడ్డల్నీ కన్నది మావైనా ఆల్లని సాకి పెయోజకుల్ని సేసింది ఆరేగదండీ. ఏటి సేసినా ఆ బాబు రునం తీరదండీ. మా సిట్టిబాబు అన్నలత పోయి ఆ దేవుడి సేవ సేసుకునే వొరం అడిగాడు. దేవుడు వొరం పెసాదించాడు. దేవుడి వొరం పెజలకి తెల్దండి.

పెజలు పల్లకోనేదండి. దేవుడి దండ కోసవని తలో పువ్వొ వొట్టుగొచ్చి నా సేతల ఎట్టి నువుతయి నాతుగ దేవుడి సెంతుండే పూజారి నాటోడివి అని ఇరుకునెట్టేసినారు. దేవుడి దండ కోసం తెచ్చినవి నాను ఎట్టా అడ్డెట్టనండి. అవి నెక్కసూస్తే ఆరునచ్చుల పాతికవేలవిందండి. మరి పొన్నూరు జనాలు దేవుడి దండ కోసం తెచ్చినవని సిట్టిబాబు కాదుందండి. బాబూ! అదీ ఇదీ మొత్తం వొట్టుగెల్లి తవరే ఎట్టాగో బావగోర్ని ఒప్పించి ఆరి సేతల ఎట్టాల" అన్న హనుమంతయ్య మాటలకు నిర్ఘాంతపోయారు శివరాం దంపతులు.

★